క్లుప్తంగా

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం


గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న అంగడి చెన్నప్ప

విడపనకల్లు: పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని గర్భిణులకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మస్రద్ జహ సూచించారు. మంగళవారం విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. అనంతరం రక్త పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వేల్పుమడుగుకు చెందిన అంగడి చెన్నప్ప ఆరేళ్లుగా ప్రతి నెలా వైద్యసేవలకు వచ్చే గర్భిణులకు భోజనం అందిస్తున్నారు. హెల్త్ సూపర్‌వైజర్ అమృత లత, ఫార్మసిస్టు సరళ, ల్యాబ్ టెక్నీషియన్ నూర్ బాషా, హెల్త్ అసిస్టెంట్ నూర్ మహ్మద్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెట్లను కాపాడితే పర్యావరణ పరిరక్షణ


దేవగిరి క్రాస్‌లో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదరరెడ్డి

బొమ్మనహాళ్: ప్రాణవాయువు ఇచ్చే చెట్లను కాపాడితేనే పర్యావరణాన్ని పరిరక్షణ సాధ్యమని రాయదుర్గం ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదరరెడ్డి తెలిపారు. మంగళవారం 'సాక్షి'లో పచ్చదనంపై వేటు.. శీర్షికన ప్రచురితమైంది. దీంతో ఫారెస్ట్ అధికారులు దేవగిరి క్రాస్, బొమ్మనహాళ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కళ్యాణదుర్గం–బళ్లారి అంతర్ రాష్ట్ర రహదారికి ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలను కొందరు స్వార్థపరులు వారి స్వలాభం కోసం చెట్లు నరుకుతున్నట్లు తెలిపారు. వృక్షాలను నరికి, విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

చీడపీడల నివారణపై అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్త చంద్రాయుడు

ఉరవకొండ రూరల్: వరి, వేరుశనగ, మొక్క జొన్న, పప్పుశనగ పంటల్లో చీడపీడల నివారణపై ప్రతి రైతూ అవగాహన కలిగి ఉండాలని కేవీకే శాస్త్రవేత్త కె.చంద్రాయుడు, ఉద్యానశాఖ శాస్త్రవేత్త యుగంధర్, ఏడీఏ సత్యనారాయణ రైతులకు సూచించారు. మంగళవారం మోపిడి వద్ద 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4 ఎంజీ గుళికలు ఎకరాకు 8 కేజీల చొప్పున చల్లాలని, దోమ పోటు నివారణకు మీటరుకు ఒకటి చొప్పున కాలిబాటలు తీయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణుడు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి


తహసీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందిస్తున్న హరేసముద్రం గ్రామస్తులు

బొమ్మనహాళ్: హరేసముద్రంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని కాపాడాలని తహసీల్దార్ మునివేలుకు హరేసముద్రం గ్రామస్తులు మంగళవారం వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ గ్రామ శివారులో బోర్లు వేసి ట్యాంకులు ఏర్పాటు చేశారన్నారు. బొల్లనగుడ్డం తిమ్మప్ప అనే వ్యక్తి సర్వేనం.271–ఏలో నాలుగు ఎకరాల పోరంబోకు భూమి జొన్న సాగు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామస్తులు లక్ష్మీనారాయణ, తిప్పేస్వామి, దివాకర్ పాల్గొన్నారు.

సీఎం వస్తే సెలవు ప్రకటించడమేంటి?

కూడేరు: సీఎం చంద్రబాబు బుధవారం జిల్లా పర్యటనకు వస్తుంటే పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించడమేమిటని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన కూడేరులో విలేకరులతో మాట్లాడారు. సీఎం సభకు విద్యార్థులు వెళ్లాలని పరోక్షంగా విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రోత్సహిస్తున్నట్లుందని ఆయన అన్నారు. పేద, మధ్య తరగతి వైద్య విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో బాగా చదివి బంగారు భవిష్యత్‌ను పొందామనుకుని ఆశపడితే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టి, వారి భవిష్యత్‌ను నాశనం చేసేందుకు సిద్ధమైందని అన్నారు. పదుల సంఖ్యలో హామీలిచ్చి ఒకటిరెండు హామీలు అమలు చేసి సూపర్ హిట్ సభ అని జరుపుకోవడం సరికాదన్నారు.


కళ్యాణదుర్గంలో జరిగిన అన్నదాత పోరు ర్యాలీకి హాజరైన రైతులు, పార్టీ శ్రేణులు



ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ పార్టీ నేతలు

కదం తొక్కిన కర్షక లోకం

- యూరియా కోసం పచ్చ కండువా కప్పుకోవాలా?
- అన్నదాత పోరు ర్యాలీలో కళ్యాణదుర్గం, రాయదుర్గం సమన్వయకర్తలు తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి ధ్వజం

కళ్యాణదుర్గం: యూరియా కావాలంటే..పచ్చ కండువా కప్పుకోవాలా? వైఎస్సార్‌సీపీ హయాంలో ఏనాడూ రైతులు ఎరువుల కోసం క్యూ కట్టలేదు.. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతుల పక్షాన ధరల స్థిరీకరణ ఏర్పాటు చేశామని కళ్యాణదుర్గం, రాయదుర్గం సమన్వయకర్తలు డాక్టర్ తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రైతుల పక్షాన యూరియా బ్లాక్ మార్కెట్ తరలింపుపై మంగళవారం అన్నదాతల పోరు ర్యాలీ చేశారు. కళ్యాణదుర్గంలోని వాల్మీకి విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు వైఎస్సార్‌సీపీ జెండాలు, యూరియా ఖాళీ సంచులను చేతపట్టుకొని రైతులు, పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ చేశారు. ర్యాలీలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బోయ తిప్పేస్వామి, ఎల్‌ఎం మోహన్‌రెడ్డి, వివిధ విభాగాల రాష్ట్ర కార్యదర్శులు నారాయణపురం వెంకటేశులు, గౌని ఉపేంద్రరెడ్డి, కలేకుర్తి ఉషారాణి, పోరాళ్ల శివ, నరేంద్రరెడ్డి, బీటీపీ గోవిందు, రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్‌కుమార్, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.


గుంతకల్లులో అన్నదాత పోరు ర్యాలీలో పాల్గొన్న ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల వైఎస్సార్‌సీపీ శ్రేణులు,రైతులు

జగనన్న పాలనలో సుభిక్షం

సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క రైతూ ఎరువుల కోసం రోడ్డెక్కిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో పచ్చ కండువాలు వేసుకుంటేనే యూరియా ఇస్తామనే పరిస్థితి వచ్చిందన్నారు. జిల్లా కేంద్రంలో చంద్రబాబు సభ కోసం కేబినెట్ మంత్రులంతా వచ్చారన్నారు. తమ నియోజకవర్గంలో యూరియా కొరత లేదని చెప్పగలరా అని ఘాటుగా నిలదీశారు. మూడు, నాలుగు నెలలుగా యూరియా కోసం రైతులు తీవ్ర అవస్థలు పడుతుంటే జిల్లాకు సీఎం చంద్రబాబు వస్తారని అధికారులు, పాలకులు హడావుడి చేసి ఒక్క రోజులోనే 50 వేల టన్నుల యూరియా వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కుప్పంకు హంద్రీనీవా నీటిని తీసుకెళ్ళిన చంద్రబాబుకు


మాట్లాడుతున్న సమన్వయకర్త రంగయ్య

రిజర్వాయర్ ఉన్న బెళుగుప్ప మండలానికి నీరివ్వడానికి చేతకాలేదని మండిపడ్డారు. హంద్రీనీవా కెనాల్ లైనింగ్ ద్వారా ఇక్కడి ప్రాంత బోర్లు కూడా రీఛార్జ్ కాకుండా చేశారని దుయ్యబట్టారు. బీటీపీ ద్వారా కళ్యాణదుర్గంలోని 114 చెరువులకు నీరు, రాయదుర్గంలోని ఉంతకల్లు వద్ద రిజర్వాయర్ ఎప్పుడు నిర్మిస్తారో సీఎం చంద్రబాబు జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికీ జీడిపల్లి, చాగల్లు రిజర్వాయర్ కింద రైతులకు ఇవ్వాల్సిన ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వ మెడలు వంచుతాం..


మాట్లాడుతున్న రాయదుర్గం సమన్వయకర్త మెట్టు

రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా రైతులు వరి పంట సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. వరి పంట ప్రధాన వనరుగా సాగు చేస్తారన్నారు. ఇక్కడి ప్రాంతానికి యూరియా అవసరం ఉంటుందన్నారు. నియోజకవర్గంలో బీటీపీ, హగరి ద్వారా 30 వేల ఎకరాలకుపైగా వరి, మొక్కజొన్న పంటలు పండిస్తారన్నారు. ఆయా పంటలకు యూరియా ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వం యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలిస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. ఒక్కో రైతుకు కేవలం రెండు బస్తాలు ఇస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న యూరియా గోదాముల వద్ద రైతులతో కలిసి నిరసన తెలిపి, ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు యూరియా అందిస్తామని తెలిపారు. అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలని, నియోజకవర్గంలో అకాల వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న, పత్తి, టమాట రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ కార్యాలయ ఏఓ చంద్రశేఖర్‌కు అందించారు.

స్వచ్ఛందంగా కదిలిన అన్నదాతలు

రాయదుర్గం: కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం వద్ద మంగళవారం తలపెట్టిన 'అన్నదాత పోరు'కు రాయదుర్గం నియోజకవర్గం నుంచి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, రైతులుపెద్ద ఎత్తున తరలివెళ్లారు. వాహనాలు గుండ్లపల్లి క్రాస్ వద్దకు చేరిన తర్వాత జెండా ఊపి ప్రారంభించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు స్వచ్ఛందంగా అన్నదాత పోరుకు తరలివచ్చారన్నారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరైతూ సంతోషంగా లేరన్నారు. ఎరువు కోసం ఏకరువు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జిల్లాలోనే అత్యధికంగా కణేకల్లు, బొమ్మనహాళ్, డి హీరేహాళ్ మండలాల్లోని హెచ్‌ఎల్‌సీ ఆయకట్టు రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం మెడలు వంచైనా యూరియా సాధిస్తామన్నారు. మెట్టుతో పాటు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాళ్ల శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలేకుర్తి ఉషారాణి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గరుడుచేడు రాజగోపాల్‌రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రవీంద్రనాథ్‌రెడ్డి, వాల్మీకి రామాంజనేయులు, బ్రహ్మానందారెడ్డి, రామాంజనేయులు యాదవ్, గౌని లక్ష్మీ కాంతారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడు మారెన్న, వివిధ విభాగాలకు చెందిన అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

కిక్కిరిసిన కళ్యాణదుర్గం వీధులు

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గంలో మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరు నిరసన కార్యక్రమంలో రాయదుర్గం, కళ్యాణదుర్గం నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వాల్మీకి సర్కిల్ నుంచి ర్యాలీ ప్రారంభమై, టీసర్కిల్ మీదుగా ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కార్యాలయం చేరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, కౌన్సిలర్లు రాము, లక్ష్మన్న, మహిళ నేత చందన శివాజీ, డాక్టర్ల విభాగం బొమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంపల్లి కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, యువజన విభాగం రాష్ట్ర నేత రామాంజనేయులు, రైతు విభాగం రాష్ట్ర నేత నరేంద్రరెడ్డి, వాణిజ్య విభాగం రేవన్న, జిల్లా అంగన్‌వాడీ విభాగం సంధ్యారాణి, బూత్ కమిటీ తిప్పేస్వామి, వాణిజ్య విభాగం కార్యదర్శి వీరాంజనేయులు, మహబలి జిల్లా వాణిజ్య విభాగం వీరాంజనేయులు, కన్వీనర్లు వెంకటప్ప, గోళ్ల సూరి, సుదీర్, హనుమంతురాయుడు, ఎంఎస్ హనుమంతురాయుడు, హనుమంతురాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీలు సోమనాథ్‌రెడ్డి, మారుతమ్మ, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, మాజీ కన్వీనర్ సీనియర్ నేత తిరుమల వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షులు కోనాపురం గంగాధర్, జిల్లా పంచాయతీ విభాగం కార్యదర్శి గోపాల్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి మహేష్, జిల్లా ఆర్టీఐ సునీల్, అంగన్‌వాడీ విభాగం తాలూకా అధ్యక్షులు సునీత, మహిళా విభాగం నాగలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ అంజి, మాజీ మండల కన్వీనర్ బాలరాజు, ఆర్టీఐ కిరణ్, మైనార్టీ దాదు,కోఆప్షన్ మెంబర్లు అబ్జల్, బయన్న, నాయకులు రఫీ, గంగాధర్, అమర్, మీసేవ కుమార్, మండల ఉపాధ్యక్షులు మల్లి, అశోక్‌రెడ్డి, ఈరన్న, కిరీటి, బోరంపల్లి రామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మల్లి, మురళి, బిక్కి హరి పాల్గొన్నారు.


ఉరవకొండ నుంచి తరలిన పార్టీ శ్రేణులు

బెళుగుప్ప: కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన 'అన్నదాతల పోరు' నిరసనకు మండలం నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లారు. నిరసన ర్యాలీకి తరలివెళ్లిన వారిలో నరసాపురం ఎంపీటీసీ సురేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ ఏడీసీసీబీ డైరెక్టర్ బి.శివలింగప్ప, నాయకులు పూల ప్రసాద్, పాతన్న, రాము, ఎస్సీసెల్ విభాగ నాయకులు నరేంద్ర, రమేష్, వివిధ గ్రామాల పార్టీ ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ.. ఉప్పొంగిన రైతు చైతన్యం

ఉరవకొండ: గుంతకల్లులో నిర్వహించిన 'అన్నదాత పోరు' నిరసనకు నియోజకవర్గం నుంచి మంగళవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయం నుంచి ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి పిలుపు మేరకు భారీగా తరలివెళ్లారు. పార్టీ కార్యాలయం నుంచి వందలాది బైక్‌ల్లో పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నేతలు రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులు అందించలేని అసమర్థ కూటమి ప్రభుత్వం డౌన్..డౌన్, రైతులను మోసగిస్తున్న చంద్రబాబు డౌన్‌డౌన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. క్లాక్‌టవర్ వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, ప్రధాన కార్యదర్శి రాకెట్ల అశోక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీలు నరసింహులు, కరణం పుష్పావతి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీలు ఈడిగ ప్రసాద్, కిష్టప్ప, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మేకల సిద్ధార్థ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బోయ సుశీలమ్మ, వజ్రకరూరు, విడపనకల్లు, ఉరవకొండ మండలాల కన్వీనర్లు సోమశేఖర్‌రెడ్డి, కురుబ రమేష్, ఓబన్న, ఎర్రిస్వామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, వజ్రకరూరు నాయకులు ఉస్మాన్, సర్పంచ్ మోనాలీసా, నారాయణరెడ్డి, కమలమ్మ, చాబాల సర్పంచ్ జగదీష్, పాలికి నాగిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు కరణంభీమరెడ్డి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.


రాయదుర్గం నియోజకవర్గం నుంచి మెట్టు ఆధ్వర్యంలో తరలిన పార్టీ శ్రేణులు


కళ్యాణదుర్గంలో ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు


ఉరవకొండలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ చేస్తున్న పార్టీ శ్రేణులు

రెగ్యులర్ తహసీల్దార్ లేక తిప్పలు

- రాస్తారోకో..ధర్నాలు చేసినా స్పందన నిల్
- అవస్థలు పడుతున్న విద్యార్థులు, ప్రజలు, రైతులు

కూడేరు: ఏడాదిన్నరగా కూడేరు మండలానికి రెగ్యులర్ తహసీల్దార్ లేరు. ఉరవకొండ తహసీల్దార్ మహబూబ్ బాషాకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.. ఆయన కార్యాలయానికి ఎప్పుడొస్తారో.. ఎప్పుడు వెళతారో తెలియదు.. సిబ్బందికి కూడా సమాచారం ఉండదు. సంతకాల కోసం మండల ప్రజలు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. 'సార్ ..ఇన్‌చార్జ్ తహసీల్దార్ సారెప్పుడొస్తారో చెప్పండి అంటూ ప్రజలు కింది స్థాయి అధికారులను వేడుకుంటుంటారు.



కూడేరు తహసీల్దార్ కార్యాలయం

రాస్తారోకో..ధర్నాలు చేసినా స్పందన లేదు: రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని సీపీఐ నేతలు రైతులతో కలిసి నెలన్నర క్రితం ధర్నా చేశారు. కానీ ఉన్నతాధికారుల్లో స్పందన లేదు. ఈనెల 8న కూడా తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి సీపీఐ నేతలు గంటన్నర పాటు అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న కూడేరుకు తహసీల్దార్‌ను నియమించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డిజిటల్ కీ లేక కుల,ఆదాయ, నివాస , చిన్న సన్న , ఫ్యామిలీ ధ్రువీకరణ సర్టిఫికెట్లు జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. భూసమస్యలు కూడా పరిష్కారం కాలేదు. డిప్యూటీ తహసీల్దార్‌కే పూర్తి బాధ్యతలు ఇస్తే సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా త్వరగా అందుతాయని, ఆ దిశగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు, రైతులు (ఫైల్)

అధికారులు స్పందించకపోతే ఎలా?



రెగ్యులర్ తహసీల్దార్ లేక భూసమస్యలు పరిష్కారం కాక రైతులు అవస్థలు పడుతున్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడేరు మండలం నుంచి భూసమస్యలపై వినతులు అధికంగా వెళ్తున్నాయి. రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించకపోవడం దారుణం. – సిద్ధారెడ్డి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం కూడేరు

మంత్రి చొరవ చూపాలి



ఏడాదిన్నరగా తహసీల్దార్ లేక ప్రజా, రైతు సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. రెగ్యులర్ తహసీల్దార్ లేక కింది స్థాయి అధికారులు విధులపై అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ప్రజలు, రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేసినా స్పందన కరువయ్యింది. మంత్రి పయ్యావుల కేశవ్ చొరవ చూపి రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలి. – నాగేంద్ర, సీపీఐ మండల కార్యదర్శి

అధికారి పేరు మార్పు



సాక్షి ఎఫెక్ట్..

కూడేరు:స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సహచట్టం బోర్డులో అధి కారి పేరు మా ర్చా రు. డీటీగా ఉదయ్‌భాస్కర్ ఉన్నా.. సహ చట్టం బోర్డులో మాత్రం పౌరసమాచార అధికారి హోదాలో డీటీ సూర్యప్రతాప్ పేరు ఉంది. దీంతో 'సాక్షి'లో 'అధికార హోదా తికమక' శీర్షికన ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి డీటీ ఉదయ్‌భాస్కర్ పేరు, ఫోన్ నంబర్ నమోదు చేశారు.

వైభవంగా మారెమ్మ జాతర



బొమ్మనహాళ్: ఉప్పరహాళ్ క్రాస్‌లో వెలసిన మారెమ్మ దేవి ఊరిదేవర జాతర మంగళవారం జరిగింది. సోమ, మంగళవారాల్లో రెండు రోజులు పాటు అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. ఐదేళ్లకోసారి దేవర నిర్వహిస్తారు. మంగళవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున కుంభాల మహోత్సవం నిర్వహించారు. గంగాజలంతో అభిషేకించి, అమ్మవారికి పుష్పాలంకరణ చేసి కుంభాలతో నైవేద్యం సమర్పించారు.

ఆర్డీటీ సేవలు పునరుద్ధరించాలి


కుందుర్పి రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

కుందుర్పి: ఆర్డీటీ సేవలు పునరుద్ధరించాలని కోరుతూ దివ్యాంగుల సంఘం నాయకులు నిరసన తెలియజేశారు. మంగళవారం స్థానిక రామస్వామి ఆలయం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, 2గంటల పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం దివ్యాంగులు మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డీటీని కాపాడేందుకు కృషి చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. కార్యక్రమంలో దివ్యాంగులు వెంకటేష్, లక్ష్మి, శ్రీనివాసులు, భీంరావు, నారాయణస్వామి పాల్గొన్నారు.

కళాశాలకు సొంత భవనం నిర్మించండి


ఆర్‌ఐకు వినతి పత్రం అందిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి హారున్ రషీద్ మాట్లాడుతూ బాలికల కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో ఇరుకు గదుల్లో విద్యాభ్యాసం సాగించాల్సి వస్తోందని అన్నారు. కళాశాలకు ఇప్పటి వరకు పీడీని నియమించలేదన్నారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎంఎల్‌టీ కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతగా అందించాలన్నారు. అనంతరం ఆర్‌ఐ రామకృష్ణకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతి పత్రం అందించారు.

శిథిలావస్థలో కోట ముఖద్వారం


కూలిపోయిన రాయదుర్గం కోట ముఖద్వారం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం కోటకు రాజమార్గంగా ఉన్న పురాతన కోటముఖ ద్వారం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదఘంటికలు మోగిస్తోంది. రాయలకాలంలో నిర్మించిన కోట ముఖ ద్వారం (రాజమార్గం) దాదాపు 50 అడుగుల ఎత్తు ఉన్న కోట ప్రధాన ద్వారం రెండు వైపులా గోడలు కూలిపోయింది. ఎడమవైపు గోడ పూర్తిగా కూలి ప్రమాదకరంగా మారింది. ఈదారిలో నిత్యం ఆలయాలకు భక్తులు, ప్రజలు, వాహనదారుల రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల వర్షాలు విస్తారంగా కురిసిన నేపథ్యంలో మళ్లీ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. రెండేళ్ల క్రితం కేంద్ర పురావస్తుశాఖ, జిల్లా పురావస్తుశాఖ అధికాలు కోట ముఖ ద్వారాన్ని పరిశీలించి, నిధులు మంజూరైన వెంటనే జీర్ణోద్ధరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.